షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 9 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

ఘనంగా వన మహోత్సవ వేడుకలు

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి నవంబరు ఊ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ నేషనల్ హైవే రోడ్డు లో గల డివైడర్ పై నాటిన మొక్కలకు నీటి ట్యాంకర్ ద్వారా నీరు పట్టడం కుప్ సింగ్ కుంట పార్కులో గడ్డి కటింగ్ చేస్తుండగా పరిశీలించారు 22 వ వార్డులో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి ముందర ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరు అందించిన ఆ చెట్టు పెద్దదై మనకు నీడని ఇస్తుంది కావలసినంత ఆక్సిజన్ ఇస్తాయని తెలిపారు జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి మున్సిపాలిటీని పచ్చదనం గా తీర్చిదిద్దుతామని నేషనల్ హైవే డివైడర్ లపై ఎప్పటికప్పుడు గడ్డిని తొలగిస్తూ చెట్లను గుండ్రంగా కటింగ్ చేస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని కుప్ సింగ్ కుంట పార్కు లో గడ్డిని కటింగ్ చేస్తూ మొక్కలను గుండ్రంగా కటింగ్ చేస్తున్నామని తెలిపారు కుప్ సింగ్ కుంట పార్కు లో వాకింగ్ చేయడానికి ఫుట్ పాత్ ఏర్పాటు చేయడం జరిగిందని కుబ్ సింగ్ కుంట పార్కు ను ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు తెరిచే ఉంటుందని ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు వార్డుల్లో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించి ప్రజలు మున్సిపల్ వాహనాలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని తొందర్లోనే తొలగిస్తాం...

మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 08 జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం రోజున మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్నారని, దానిపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. వినాయక నిమజ్జనానికి, దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రొడ్డు ను ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ ఆయాజ్ అన్నారు. ఫిర్యాదులు వచ్చినాయని, షెడ్ లు పడవుకుండ పలుమార్లు అవకాశం ఇచ్చామని, తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని ఆయన అన్నారు. నిరాదరణ ఆరోపణలు చేయకుండా ఆధారాలతో యుక్తంగా అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకువచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ. పీ.ఓ శ్రీధర్, టీ పీ ఎస్ ప్రదీప్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

తనుగుల గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 08 కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం.. కేకు కట్ చేసి స్కూల్ పిల్లలకు సీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి వెంకటేష్ పైడిపల్లి రాకేష్ జక్కి రవి కాసర్ల సునీల్ జక్కే రాజేష్ వాసాల రమేష్ వాసాల స్వామి కిరణ్ అనిల్ ఆకాష్ అక్బర్ సమ్మయ్య సది రాకేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీణ వంక లో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 08 :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన వేడుకలు వీణ వంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ ఒక జడ్పిటిసి స్థాయి నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, టీ పిసిసి అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన రేవంత్ రెడ్డి వారి చేసిన సేవను గుర్తించి కేంద్ర పార్టీ పెద్దలు మల్లికార్జున కర్గే శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మంచి నాయకుడని పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెట్టడంలో దిట్ట అని భావించి వారికి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారెంటీ లు అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఒకే నెలలో చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ది వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని వీణ వంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, వడ్డేపల్లి కొమురయ్య, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల అయిలయ్య, ఎక్కటి రఘు పాల్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, పర్లపెల్లి రమేష్,ఫ్యాక్స్ డైరెక్టర్ గూటం సమ్మిరెడ్డి, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఈదూనూరి పైడి కుమార్, చదువు జైపాల్ రెడ్డి, జున్ను తుల మధుకర్ రెడ్డి, అడిగోప్పల సంపత్, కామెడీ శ్రీపతి రెడ్డి, నల్లగోని సతీష్, ఎండి రషీద్, సురేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, హరీష్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి గెల్లు కొమురయ్య, మల్లారెడ్డి, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి, ఆలే మధుసూదన్, ఎండి ఎజాజ్ పాషా,మాదాసు సునీల్, మేడగోని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ,గట్టయ్య, మోహన్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 08 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని కాకాతీయ బిల్డింగ్ వద్ద కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండీ .ఇమ్రాన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ఇచ్చిన మాట ప్రకారం అరు గ్యారెంటీ లు అమలు చేస్తూ రాష్ట్ర పురోగతికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్పీటీసీ నుండి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయంగా ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని అన్నారు.అప్పటి అధికార పార్టీ కుట్రలకు జైలు జీవితం కూడా గడిపారని అన్నారు. ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, రెండు వందల యూనిట్లు ఉచిత కరెంటు చేశారని అన్నారు. అదే విధంగా అన్ని వర్గాల ప్రజానికానికి న్యాయం జరిగేలా పేదలకు సామాజిక న్యాయాన్ని అందించాలని చిత్తశుద్ధితో కుల గణన దేశానికి స్వాతంత్రం పూర్వం 1932 న జరగగా రాహుల్ గాంధీ, నాయకత్వంలో ఆలోచన విధానాలను సిద్ధాంతాలను ఆచరిస్తూ నేడు దానిని నిర్వహించి అన్ని వర్గాలకు ముఖ్యంగా కుల గణన బీసీల తలరాతను మార్చే నిర్ణయం తీసుకున్నారు. కుల గణన నిర్వహణ తో దేశానికే దిక్సూచిగా తెలంగాణ అని అదే విధంగా రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల బంగారు భవిత కై నిరుద్యోగులకు గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఏర్పాటు నుండి ప్రకటించని జాబ్ క్యాలెండర్ ప్రకటించి గ్రూప్ 1 నిర్వహించారు.

11,000 డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేసి ఇతర అన్ని రంగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు , విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ నిర్ణయాలు తీసుకుంటూ డైట్ %ఉ% కాస్మెటిక్ ఛార్జీలు పెంచి రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడుతూ కార్మిక కర్షక,అన్ని వర్గాల ప్రజలు బాగు పడేలా అభివృద్ధి తో తెలంగాణ ను ప్రగతి పదంలో నడుపుతూ హైడ్రా,మూసి ప్రక్షాళన తో రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు నడుస్తూ నేడు ఆయన జన్మదినం అయినప్పటికీ గత ప్రభుత్వంలో ఫామ్ హౌస్ లకి పరిమితమైన నాయకత్వం నేడు ప్రజా ప్రభుత్వంలో మూసి ప్రక్షాళన కై కదం తొక్కుతూ మూసి ప్రక్షాళన చేసి అక్కడి కాలుష్యాన్ని నియంత్రించి ప్రజలకి సాగు, తాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా నిరంతరం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ఇలాంటి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండీ .ఇమ్రాన్, బీసీ సెల్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్, పూరెళ్ళ రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి, మొలుగూరి సమ్మయ్య, పనికెల శ్రీకాంత్, గుర్రపు ప్రవీణ్, గుల్లి సమ్మయ్య, లోనికి అంజి, అకినపెల్లి మహేందర్, డాన్ రమేష్, కటుకోజ్వల శ్రీనివాస్, పల్నాటి అభిలాష్, విజగిరి శ్యాంసుందర్,జక్కేశివ, సాయిచరణ్, వెంకటస్వామి, వంశీ, దినేష్, విక్రమ్, ఏ .శ్రీనివాస్, మరియు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు తదితరులు వంద వరకు పాల్గొన్నారు...

హుజురాబాద్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.
- హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.
- స్వయంగా ఇంటింటికీ వెళ్లి సిఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్.
- కష్టకాలంలో అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.



షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 08 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన,అనంతరం జమ్మికుంట పట్టణంలోని సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి సిఎం రేవంత్ రెడ్డి అని,దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి సమగ్ర కుల గణన సర్వేను నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని,ఆరు గ్యారెంటీ ల అమలు ద్వారా ప్రజలకు మరింత చేరువై,సేవ చేస్తూ దమ్మున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సీఎం ఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. కష్ట కాలంలో అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రధానోపాధ్యాయుడు విష్ణు వర్ధన్ రావు నిర్లక్ష్యం.. పిల్లలకు మధ్యాహ్నం భోజనం బంద్

షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 08

ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్య ధోరణితో వంట మనుషులతో గొడవ పడి పిల్లలకు మధ్యాహ్నం భోజనం వండటం బంద్ చేయమని చెప్పటంతో విద్యార్థులు పస్తులున్న ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగింది. పెబ్బేరు జడ్పీ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు గురువారం వంట మనుషులతో గొడవపడి శుక్రవారం మధ్యాహ్నం వండొవద్దని చెప్పి ఆయన హెడ్మాస్టర్ ల మీటింగ్ కు వనపర్తి కి వెళ్లడంతో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు పస్తులున్నారు. మధ్యాహ్నం 12.30కు గంట కొట్టగానే పిల్లలు ప్లేట్లు పట్టుకొని బయటకు రాగా అక్కడున్న టీచర్లు మధ్యాహ్న భోజనం వండ లేదని చెప్పారు.దీంతో విద్యార్థులు నిరుత్సాహపడ్డారు.ఈ విషయం తెలుసుకున్న విలేకరులు అక్కడికి వెళ్లి ఈ విషయాల మీద ఆరా తీసి ఎంఈవో జయ రాములుకు సమాచారం ఇచ్చారు.దీంతో ఆయన హుటాహుటిన అక్కడికి చేరుకొని పిల్లలు పస్తులుండకూడదని,వెంటనే వంట మనుషులకు చెప్పి వంట చేయించి మధ్యాహ్నం 2 గంటలకు భోజనం వడ్డించారు. హెడ్ మాస్టర్ వింత పోకడల వల్లే విద్యార్థులకు అసౌకర్యం ఏర్పడ్డాయని ఈ విషయమై ఆయనతో వివరణ తీసుకొని ఉన్నతాధికారులకు విన్నవించి చర్యలు తీసుకునేలా చూస్తామని ఎంఈవో జయ రాములు మీడియాకు తెలిపారు.

జమ్మికుంటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబర్:08: సీఎం రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, భారీ కేకు ను కట్ చేసి స్థానికులకు పండ్లు కేకు ను పంపిణీ చేసి టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు, మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లలో భాగంగా ఇచ్చిన హామీలను మూడు నెలల వరకే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని ఆశా భావం వ్యక్తం చేస్తూ రానున్న పది సంవత్సరాలు కూడా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగాలని, భగవంతుని వేడుకుంటున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నారు, ఈ జన్మదిన వేడుకల్లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, సీనియర్ నాయకుడు దేశిని కోటి మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం సారంగపాణి మొలుగూరి సదయ్య పుల్లూరి సదానందం పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

గులాని అసిఫ్ బేకరీ లో పనిచేస్తూ పార్ట్ టైం గా డ్రగ్స్ దందా

కొంపల్లి లో మాటు వేసి పట్టుకున్న పేట్ బషీరాబాద్ మేడ్చల్ ఎస్వోటి పోలీసులు

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 08: జల్సాలకు అలవాటు పడిన ఓ యువకుడు సులువుగా డబ్బు సంపాదించేందుకు డ్రగ్స్ విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. గుజరాత్ భావనగర్ కు చెందిన గులాని ఆసిఫ్ (30) కొంపల్లి లో ఉంటూ పలు బేకరీలలో పనిచేస్తుంటాడు. ఇతను తన జల్సాల కోసం డబ్బును సంపాదించడానికి ముంబైలో ఉన్న ఆలీ అనే వ్యక్తి వద్ద నుంచి ఎండీఎంఏ తో పాటుగా డ్రై గంజాయి తీసుకువచ్చి నగరంలో సోషల్ మీడియా ద్వారా మార్కెటింగ్ చేస్తూ యువతకు విక్రయిస్తూ ఉంటాడు. ఈ క్రమంలో శుక్రవారం కొంపల్లి లో తరుణ్ వ్యాస్ (30), మహమ్మద్ ఇక్బాల్ (26), సుశాంత్ కుమార్ రెడ్డి (27) లకు విక్రయిస్తుండగా పేట్ బషీరాబాద్, మేడ్చల్ ఎస్వోటి పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. 4 లక్షల 40 వేల రూపాయల విలువైన 20 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ తో పాటుగా నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే సైబరాబాద్ ఎన్డీ పీఎస్ ఎన్ఫోర్స్మెంట్ సెల్ 7091105423 లేదా 9490617444 వాట్సప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ప్రజలకు సూచించారు. మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, మేడ్చల్ ఎస్వోటి అడిషనల్ డిసిపి శోభన్ కుమార్ పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు సీఐ కె విజయ వర్ధన్ మేడ్చల్ జోన్ ఎస్వోటీ ఇన్ స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు వరంగల్ ప్రతినిధి నవంబరు 08: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా 29 వ డివిజన్ లో రామన్నపేట గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బడి పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ లు పూర్తి చేసుకుంటుందన్నారు. కుల గణన సర్వే ద్వారా అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని సమాచారాన్ని పూర్తిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు ఫురాన్ వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా మీడియా ఇన్ ఛార్జి నేహాల్ సీనియర్ నాయకులు శ్రీరాముల సురేష్ అబ్దుల్ అలీమ్ మహేష్ సురేష్ రెహమాన్ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జి బాలు మహిళా నాయకురాలు పద్మ నాగమణి కృష్ణవేణి పోలింగ్ బూత్ కన్వీనర్లు పార్టీ ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు.

నర్సంపేటల నియోజకవర్గంలో కనిపించని ముఖ్యమంత్రి బర్త్ డే వేడుకలు

- సీఎంకు ఎమ్మెల్యేకు సఖ్యత లేకపోవడమే కారణమా..?
- నర్సంపేట ప్రాంతంలో పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నేతలు ఉన్నా.. సీఎం బర్త్ డే హడావుడి సున్నా...
- అయోమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 08: సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మధ్య దూరం రోజు రోజుకు పెరుగుతూనే ఉందనటానికి ఒక్క ఉదాహరణ.. నేడు నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా స్వయానా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరగకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. సీఎం బర్త్ డే వేడుకలకు దూరంగా ఉండటంతో ఇట్టి విషయంపై కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కాస్త అసహనంగానే ఉన్నట్లు వినికిడి. నర్సంపేట డివిజన్ లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు డిసిసి జిల్లా నాయకత్వం ఉన్నను సీఎం పుట్టినరోజు వేడుకల హడావుడి సున్నా.రాజీవ్ గాంధీ జయంతి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు జరిపిన కాంగ్రెస్ పార్టీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వేడుకలు జరుపకపోవడం విడ్డూరం. ఈ సంఘటనతో నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు సీఎం,ఎమ్మెల్యే మధ్య దూరం మరింత పెరిగిందని గుసగుసలాడుకుంటున్నట్లు వినికిడి. ఇట్టి విషయంపై ఇంటిలిజెన్స్ వర్గాలు సైతం ఆరా తీసినట్లు సమాచారం. ఏదిఏమైనా నిరంతరం అభివృద్ధి జరగాల్సిన నర్సంపేట ప్రాంతం సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరెడ్డి మధ్య దూరం కాస్త అభివృద్ధికి ఆమడ దూరంగా తయారైందని నర్సంపేటలో ప్రధానంగా చర్చ నడుస్తుంది.

నర్సంపేటల నియోజకవర్గంలో కనిపించని ముఖ్యమంత్రి బర్త్ డే వేడుకలు

- సీఎంకు ఎమ్మెల్యేకు సఖ్యత లేకపోవడమే కారణమా..?
- నర్సంపేట ప్రాంతంలో పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నేతలు ఉన్నా.. సీఎం బర్త్ డే హడావుడి సున్నా...
- అయోమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 08: సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మధ్య దూరం రోజు రోజుకు పెరుగుతూనే ఉందనటానికి ఒక్క ఉదాహరణ.. నేడు నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా స్వయానా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరగకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. సీఎం బర్త్ డే వేడుకలకు దూరంగా ఉండటంతో ఇట్టి విషయంపై కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కాస్త అసహనంగానే ఉన్నట్లు వినికిడి. నర్సంపేట డివిజన్ లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు డిసిసి జిల్లా నాయకత్వం ఉన్నను సీఎం పుట్టినరోజు వేడుకల హడావుడి సున్నా.రాజీవ్ గాంధీ జయంతి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు జరిపిన కాంగ్రెస్ పార్టీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వేడుకలు జరుపకపోవడం విడ్డూరం. ఈ సంఘటనతో నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు సీఎం,ఎమ్మెల్యే మధ్య దూరం మరింత పెరిగిందని గుసగుసలాడుకుంటున్నట్లు వినికిడి. ఇట్టి విషయంపై ఇంటిలిజెన్స్ వర్గాలు సైతం ఆరా తీసినట్లు సమాచారం. ఏదిఏమైనా నిరంతరం అభివృద్ధి జరగాల్సిన నర్సంపేట ప్రాంతం సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరెడ్డి మధ్య దూరం కాస్త అభివృద్ధికి ఆమడ దూరంగా తయారైందని నర్సంపేటలో ప్రధానంగా చర్చ నడుస్తుంది.

గోదావరి నదిలో మునిగి యువకుని గల్లంతు

- గజ ఈత గాళ్ళు తో సహాయక చర్యలు చేపట్టినప్పటికీ లభించని ఆచూకీ



షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 08: మండలంలోని వేంపల్లి వెంకట్రావు పేట గ్రామంలో శుక్రవారం రోజున గోదావరి నదిలో మునిగి యువకుడు గల్లంతు అయ్యాడు. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన పాకాల శ్రీనివాస్ పద్మ ల కుమారుడు పాకాల శ్రీవర్ధన్ (17) అనే యువకుడు తన మేన కోడలు వెంట్రుకల పండుగకు వచ్చి గోదావరి నదిలో స్నానం చేసే క్రమంలో ఈత సరిగా రాక నీటిలో మునిగి గల్లంతు అయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక గంగ పుత్రులైన గజ ఈతగాళ్లు తో సహాయక చర్యలు చేపట్టారు. సాయంత్రం అయినప్పటికీ శ్రీవర్ధన్ ఆచూకీ లభించక పోవడంతో పోలీసులు సహాయక చర్యలను నిలిపివేశారు. యువకుని తల్లిదండ్రులు బంధువుల రోదనలు అక్కడ ఉన్నవారిని కంటి తడి పెట్టించాయి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 08: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి ఓరుగంటి కృష్ణ గౌడ్ మోతె శ్రీనివాస్ యాదవ్ బండి శ్రీనివాస్ గౌడ్ రాఘవేందర్ గౌడ్ గుమస్తా మధుసూదన్ తోకల శ్రీను లాల్ మహమ్మద్ షాకీర్ తోఫిక్ అరుణ్ కుమార్, శంకర్ రమేష్ మంజూల్కర్ కిషోరి దేవి రవి గుప్తా రామిరెడ్డి రంగనాథ్ వెంకటేశ్వర్ రెడ్డి నరేందర్ గౌతమ్ రాయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని పలువురు నాయకులు పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

చదువులోనే కాదు... క్రీడల్లో నూ యువత ప్రపంచంతో పోటీ పడాలి

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 08: కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూల పల్లిలోని ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఖేలో ఇగ్నైట్ స్పోర్ట్స్ మీట్" ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ నేటి యువత చదువులతో పాటు క్రీడల్లో సత్తా చాటుతో ప్రపంచంలో పోటీ పడాలని అన్నారు. గత ఐదేళ్ల క్రితం 150 మందితో ప్రారంభమైన ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ నేడు 500 మంది విద్యార్థులతో మంచి విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను ఐఏఎస్ ఐపీఎస్ అధికారులుగా తీర్చిదిద్దడంలో విశేషంగా కృషిచేస్తున్న ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీకి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ కౌన్సిలర్ లు పూజారి వసంత లక్ష్మణ్ దప్పు కిరణ్ ఆప్షన్ సభ్యులు వెంకటేష్ ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ ఎస్.ఎస్.రెడ్డి సివిల్స్ డీన్ ఎన్. అనుష్ రెడ్డి డైరెక్టర్ వి. పవన్ కుమార్ ప్రిన్సిపాల్ ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరులో ఇంటింటికి కుటుంబ సర్వే స్టిక్కర్

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబర్ 08: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటికీ కుటుంబ సర్వేలో భాగంగా మర్రి గడ్డ లో ఎన్యూమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్ అంటించారు. ఇంటి నెంబర్ తో పాటు కుటుంబ యజమానుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అడ్డ గూడూరు అంగన్వాడి 3 వ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 08: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంగన్వాడి మూడవ కేంద్రంలో శుక్రవారంనాడు అడ్డ గూడూరు పట్టణానికి చెందిన నోముల మాధవి ఉపేందర్ ల కుమారుడు నోముల యశ్వంత్ కు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి మూడవ కేంద్రం టీచర్ మల్లమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడి లో చేర్చాలని కోరారు. విద్యతో పాటు పౌష్టికాహారం అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సదుపాయాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు మహిళలు ఆయా తదితరులు పాల్గొన్నారు

చౌళ్ల రామారంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 08: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం చౌల్ల రామారం గ్రామంలో లో సిసిఐ ఆధ్వర్యంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సీసీఐ నిర్వాహకులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీఐ ద్వారా కొనుగోలు చేసే నిర్వాహకులు మాట్లాడుతూ.. రైతులు తమ పండించిన పత్తిని ఎనిమిది శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలన్నారు. ఎనిమిది శాతం గల నాణ్యమైన పత్తికి 7521/- రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత గల పత్తిని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు

రాగం పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 08: నర్సంపేట నియోజకవర్గంలోని ఖానా పురం మండలం రాగం పేట గ్రామంలో చెన్నారావుపేట పీఎసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి లు ప్రారంభించారు. సొసైటీ డైరెక్టర్లు సీఈవో చిట్యా రవి ఖానా పురం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు కాంగ్రెస్ రాగం పేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్ మాజీ సర్పంచ్ ఐలయ్య గ్రామ మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్ జానయ్య దేవేందర్ వెంకన్న ఐలయ్య రైతులు పాల్గొన్నారు.

పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 08: నర్సంపేట మాజీ జడ్పిటిసి కోమండ్ల జయ గోపాల్ రెడ్డి మాతృ మూర్తి కోమండ్ల కట్టమ్మ ఇటివల మృతి చెందారు . కాగా ఖానా పురం మండల బిఆర్ఎస్ నాయకులు కట్టమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖానా పురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పిఎ సిఎస్ డైరెక్టర్ ఆబోతు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్గొండ వేం పల్లి వెంకట్రావు పేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 08: మండలంలోని వాల్గొండ వెంపల్లి వెంకట్రావు పేట గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వంతడపుల పుష్పలత నర్సయ్య శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్ ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2320/- రూపాయలు కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300/- రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతు ధర అందే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపియం దేవరాజ్ సిసి లు లక్ష్మీ రాజం రాజు రైతు అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి, ఆయా గ్రామాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వి.ఓ.ఏ. లు కొనుగోలు కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ ఉచితంగా నాణ్యతతో
కూడిన సమాన విద్యను అందించాలి

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 08: విద్యార్థులందరికీ కుల మత ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా ఉచితంగా నాణ్యమైన సమాన విద్యను అందించాలని పిడిఎస్యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో పిడిఎస్యూ అధ్వర్యంలో విద్యార్థి అమర వీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించి వారి పోరాట త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు అలువాల నరేష్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్య అంటూ దేశంలో అసమానతల తో కూడిన విద్యా విధానాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. దేశంలోని దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూజీసీ ఫెలోషిప్ అందించకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్య రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించి విద్యార్థుల్లో కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నదన్నారు. విద్యార్థులంతా కుల మతాలకతీతంగా ప్రశ్నించే తత్వాన్ని, ప్రగతిశీల భావ జాలం తో కూడిన శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను దేశ లౌకిక వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యల పరిష్కారం విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జి రెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కోలా శంకర్ దుస్సా చేరాలు బొమ్మ సాంబయ్య రంగవల్లి మా రోజు వీరన్న ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య సమానత్వ సమాజాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ నర్సంపేట డివిజన్ నాయకులు రాజు అభిరామ్ సంపత్ రాజేష్ రాహుల్ వినీత్ హర్షవర్ధన్ వివేక్ సృజన మౌనిక శ్వేత తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రామా గౌడ్ నియామకం

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 08: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా గొల్లపల్లి రామా గౌడ్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురామ్ గౌడ్ ప్రకటించారు శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు ఆయన ప్రకటించి నియామక పత్రం అందించారు.రామా గౌడ్ గతంలో మల్లాపూర్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గా గౌడ సంఘం సభ్యులకు సేవలు అందించడంలో ముందున్నారని ఆయన సేవలను రాష్ట్ర స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రం గౌడ్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ మల్లాపూర్ ఇబ్రహీం పట్నం కోరుట్ల మండలాల అధ్యక్షులు బండి లింగ స్వామి గౌడ్ నేరెళ్ల సుభాష్ గౌడ్ రాజలింగం గౌడ్ నాయకులు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మండల కేంద్రంలో
ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 08: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని భారత మాత కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి నల్ల రాజన్న మాజీ ఎంపీపీ గజ్జి గంగారెడ్డి మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి మాజీ సర్పంచ్ ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ నారాయణరెడ్డి మిట్టపల్లి జీవన్ రెడ్డి మాజీ సర్పంచ్ చల్ల లింగన్న మాజీ వైస్ ఎంపీపీ గొల్లపల్లి రామ గౌడ్ మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి ఎంపిటిసి మరిపెల్లి మల్లయ్య, పుంద్ర లక్ష్మారెడ్డి, గడ్డం మైహిపాల్ రెడ్డి గడ్డం లక్పతి రెడ్డి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పశు వైద్యశాలకు పూర్వ వైభవం

షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి నవంబరు 08: మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలో గత పది సంవత్సరాలుగా పశు వైద్య శాల మూతపడ్డ విషయం తెలిసిందే.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ వేల్పుగొండ పశు వైద్యశాల కు కనీసం ఒక్క కంపౌండర్ ను కూడా కేటాయించలేని బిఆర్ఎస్ ప్రభుత్వం అని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధం అబ్రహం అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల వ్యవధిలోనే వేల్పుగొండ పశు వైద్యశాలకు శుక్రవారం రోజున పశు వైద్యాధికారి గా సౌమ్య కాంపౌండర్ గా సుధాకర్ బాధ్యతలు చేపట్టారని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వలనే సాధ్యమైందని ఆయన అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో మా గ్రామంలో పశు వైద్యశాల కు పూర్వవైభవం తీసుకొచ్చి పశువైద్య సిబ్బందిని కేటాయించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కు కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. అనంతరం పశు వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ వేల్పుగొండ పశు వైద్యశాల సబ్ సెంటర్ కు ఎన్ని గ్రామాలు ఉన్నాయో ప్రతి గ్రామంలో తండాల్లో పశువులను పోషించే వారికి వేల్పుగొండ పశు వైద్యశాలలో ప్రతిరోజు అందుబాటులో ఉంటూ పశు వులకు మెరుగైన వైద్యం అందిస్తానని ఆమె అన్నారు. పలు గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ గ్రామ ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బని సాయిలు అబ్బని యేగేందర్, మూడ నర్సింలు, మూడ పకీర సుధాకర్ ,సొంగ రాములు, శివన్న గారి సంగయ్య, కలాలి కృష్ణ గౌడ్, చాకలి సాయిలు, ,బేగారి మణయ్య, నీరుడి జాను, నిరుడి విల్సన్, దన్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై చేసే పాదయాత్రను విజయవంతం చేయండి

- రైతు పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కేటీఆర్ హరీష్ రావు

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 08: రైతు బాగు కోసం ఆరాట పడే వ్యక్తి కేసీఆర్ అతని దిశా నిర్దేశం తో ఈ నెల 12 న చేయబోయే రైతు పాదయాత్రలో ప్రతి రైతు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలం లోని రాఘవ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జగిత్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు మాట్లాడుతూ నవంబర్ 12 న రైతు సమస్యలపైన చేసే పాదయాత్రకు మల్లాపూర్ మండల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని పూర్తి స్థాయిలో రైతు రుణ మాఫీ చేయకపోవడం రైతు బంధు వేయకపోవడంతో నే కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని

ఋజువయ్యింది అందుకే ప్రభుత్వ వైఖరికి నిరసనగా రైతుల పక్షాన, రైతు సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ తో సహా హరీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు కావున జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు జడ్పీ చైర్మన్ లు రాష్ట్ర నాయకులందరు పాల్గొంటారని తెలిపారు. నవంబర్ 12 వ తేదీన కోరుట్ల పట్టణంలో ఉదయం 08.30 నిమిషాలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని కాలి నడకన జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అనంతరం జగిత్యాల జిల్లా లోని కొత్త బస్టాండ్ వద్ద కేటీఆర్ హరీష్ రావు లచే కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మల్లాపూర్ మండల మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాజీ ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్ దేవ మల్లన్న మల్లాపూర్ మండల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తిరాయ కోటి దండాలయ్యా

- భక్త జన సంద్రమైన కురుమూర్తి.. ఘనంగా ఉద్దాల ఉత్సవం
- పేదల తిరుపతి కురుమూర్తి అతిపెద్ద జాతర
- ఉద్దాల ఉత్సవానికి ఇసుకేస్తే రాలనంత జనం
- 40 రోజులు పేదల తిరుపతిలో పెద్ద పండుగ
- భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కురుమూర్తి స్వామి

షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 08 భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కోట్లాది జనుల ఆరాధ్య దైవం తెలంగాణ తిరుపతిగా కురు మూర్తిరాయ.సమ్మక్క-సారలమ్మ జాతర తర్వాత తెలంగాణలో ఇదే పెద్ద ఉత్సవమని స్థానికులు చెబుతారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మా పూర్ గ్రామం సమీపంలో వెలిసిన తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం సప్తగిరుల మధ్య ఈ ఆలయం కొలువై ఉంది.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవం సందర్భంగా జాతర మైదానంలో ఉద్దాల కు ప్రత్యేక పూజలలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి పాదుకలు దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. కురుమూర్తి క్షేత్రం పేదల తిరుపతిగా స్వామి వారు పేదల శ్రీవారి గా ప్రఖ్యాతి. ఇక్కడి ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం తిరుమల తలపిస్తుంది.ఇక్కడ కూడా శ్రీవారు ఏడు కొండలను తన ఆవాసంగా మలుచుకున్నాడు .దేవరగట్టుపైనున్న కాంచన గుహలో శ్రీ వేంకటేశ్వర స్వామి,లక్ష్మీ సమేతంగా స్వయం భువుగా కొలువుదీరి ఉన్నాడు. తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రతి రూపమే ఇక్కడి స్వామి వారని భక్తుల నమ్మకం. కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వర స్వామి విగ్రహం తిరుపతి వేంకటేశ్వర స్వామి పోలి ఉండటం ఇక్కడ ప్రతేక విశేషం. దీపావళి పర్వదినం మొదలుకొని 40 రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాల జాతర పండుగ కన్నుల పండువగా జరగనున్నాయి. వైభవంగా సాగే ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరవుతారు బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవానికి ఇసుకేస్తే రాలనంత జనం వస్తుంటారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుంచే కాక రాజస్థాన్, మహారాష్ట్ర,కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి సైతం పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాలకు హాజరవుతుంటారు .పురాణం స్వామి వారి కథలు కుబేరుడి నుంచి తప్పించుకునేందుకు భూలోకంలో విహరించిన విష్ణుమూర్తి ఈ ప్రాంతంలో కృష్ణా నదిని దాటారని ..స్వామివారి స్పర్శకు పులకరించిన కృష్ణమ్మ..ఆ భగవంతుకుని పాదుకలు సమర్పించిందని పురాణాలు చెబుతున్నాయి .లక్ష్మీదేవి కోరిక మేరకు స్వామివారు ఈ కొండపై స్వయంభువుగా వెలిశాడని పురాణ గాథ.కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఉద్దాల మహోత్సవం సమయంలో స్వామి వారి క్షేత్ర ఆవరణ అంతా దుకాణాలు,

లక్షలాది భక్తులతో ఎంతో సందడిగా మరింది.ప్రధాన ఘట్టాలతో పాటు,ఉద్దాల బ్రహ్మోత్సవాలకు సుమారు 10 లక్షల మంది వరకు భక్తులు హాజరవుతారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఉద్దాల(పాదుకలు) ఊరేగింపు ఉత్సవమే ప్రధాన ఘట్టం.ఈ వేడుకలో భాగంగా మొదట పల్లమర్రి నుంచి చాటను ఊరేగింపు గా వద్దే మాన్ గ్రామం వరకు తీసుకువస్తారు. అక్కడే నియమ నిష్ఠలతో స్వామివారి పాదుకలను తయారు చేస్తారు.అక్కడి నుంచి ఊరేగింపు గా కురుమూర్తి దేవస్థానం వరకు గోవింద నామస్మరణతో మార్మోగిన కురుమూర్తి కొండలు సంప్రదాయ వాయిద్యాలైన కుర్వడోళ్లు ,భాజా భజంత్రీలు, మేళతాళాల మోతలు ఓ వైపు.. మరోవైపు శివ సత్తుల పూనకాలు, డీజే సౌండ్ హోరు ,పటాకుల మోతతో ఆద్యంతం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి భక్తులు లక్షలకు లక్షలు సంఖ్యలో తరలివస్తారు.శ్రీవారి ఉద్దాలను దర్శిస్తే ఎలాంటి సమస్యలు ఉన్న తొలగిపోతాయని,అంత మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం.శ్రీ వేంకటేశ్వరస్వామి వారు ఇక్కడకు రావడానికి రెండు రకాల పురాణ గాథలు ఉన్నాయి.ఇందులో తిరుపతి నుంచి కురుమూర్తి కి రావడానికి కారణం కుబేరుని అప్పుల బాధ నుండి తప్పించుకోవడానికి.తిరుపతి నుంచి ఇక్కడికి ఉత్తరముఖంగా వస్తున్న సమయంలో సుగంధ భరితమైన నానాఫల పక్షాలతో కనబడిన గుట్టపై కాసేపు విశ్రమిద్దామనే లక్ష్మీదేవి కోరిక మేరకు స్వామి ఇక్కడ ఆగినట్టు పురాణ గాథ.దాదాపు 900 సంవత్సరాల నుండి స్వామి వారు పూజలు అందుకున్నట్లు చరిత్ర ద్వారా చెబుతుంది. దీంతో వచ్చే భక్తుల ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు ఆలయ కమిటీ, జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది.భద్రత కోసం పోలీసు కంట్రోల్ రూం నుంచి సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నారు.పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.భక్తులకు కాలక్షేపంతో పాటు, వారిని చైతన్య పరిచేందుకు కళా జాతా లు,నాటక ప్రదర్శనలు, సంగీత విభావరులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా కురుమూర్తి స్వామి వారు నిలుస్తున్నారు.కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం.బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో భక్తులు

తరలివచ్చి స్వామివారికి దాసంగంసమర్పిస్తారు.కురుమూర్తి పుష్కరిణిలో స్నానాలు చేసి తడి దుస్తులతో కొండపైకి వెళ్లి దేవుడిని దర్శించుకుంటారు.భక్తులు దాసంగం మట్టి కుండల్లో నైవేద్యం సమర్పిస్తారు. కొత్త కుండలో తొలి పంట ధాన్యంతో నైవేద్యం పెడతారు .అనంతరం అక్కడే ఆ రాత్రి బస చేసి....ఆధ్యాత్మిక చింతనలో గడుపుతారు. శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వెళ్లే భక్తుల హైదరాబాద్ నుంచి ప్రత్యే బస్సులను నడుపుతోంది.

ఆర్టీసీ ప్రతి జిల్లా నుంచి కురుమూర్తి స్వామి దేవస్థానం ఉద్దాల మహోత్సవం చూడడానికి మొక్కలు చెల్లించడానికి ఈ ప్రత్యేక బస్సులను ఉపయోగించుకుని సురక్షితంగా శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోంది. కురుమూర్తి క్షేత్రంలో 'సీకులు' ప్రత్యేక ఆకర్షణ.గుట్ట కింద జోరుగా మాంసం విక్రయాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాల సమయంలో 2000 మందికి ఉపాధి లభిస్తుంది. 5 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని చెబుతారు. తెలంగాణ తిరుపతిగా, పేదల తిరుపతిగా పిలిచే ఈ క్షేత్రాన్ని యాదాద్రి ఆలయ స్థాయిలో అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.కురుమూర్తి స్వామి మహిమలు గురించి అనేక కథనాలు జనుల నోళ్ళల్లో వినబడుతుంటాయి. వివిధ నమ్మకాలను భక్తులు పాటిస్తుంటారు. దారి పొడువునా ఆయా గ్రామాల్లో భక్తులు దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్ని, ఆలయం వద్దకు చేరుకోగానే ప్రత్యేక పూజల అనంతరం ఉద్దాలను గుట్టపైకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కమిటీ నెంబర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, వాలంటీర్స్, వివిధ గ్రామాల ప్రజలు ,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో
ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 08: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55 వ పుట్టినరోజు సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు యాదవ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల మధ్య తిరిగే నాయకుడని జడ్పిటిసి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 20 ఏండ్లలో ఎంతో కష్టపడి సమర్ధవంతంగా పదవులు నిర్వహించి ఉన్నతమైన ముఖ్యమంత్రి పదవిని అధిరోహించారాని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు.దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఒక సమర్ధవంతుడు ధైర్యం గల రాహుల్ గాంధీ కుల గణన చేపట్టారాని రాహుల్ గాంధీ సాహసం చేస్తే దానిని రేవంత్ రెడ్డి అందిపుచ్చుకొని ధైర్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహదేవుడు మన్యం కృపాకర్ రెడ్డి నరేందర్

రణధీర్ రెడ్డి రాజశేఖర్ గౌడ్ విజయ్ గౌడ్,పబ్బ విజయ వర్ధన్ గౌడ్ పాతపల్లి చంద్రశేఖర్ ఎల్ల స్వామినాయుడు,కృష్ణయ్య,రాజు పాల్గొన్నారు.

సిపిఐ (ఎం) మండల నూతన కమిటి ఎన్నిక

-మండల కార్యదర్శిగా గుండగాని మధుసూదన్

సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 08: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ(ఎం) మరిపెడ మండల నూతన కమిటీ ఏడుగురు సభ్యులతో ఎన్నుకున్నట్లు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య వెల్లడించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మండలంలో సిపిఐ(ఎం) ను అన్ని గ్రామాలకు విస్తరించే విధంగా కృషి చేయాలని వీరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మండల 9వ మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గుండెపుడి గ్రామానికి చెందిన గుండగాని మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా బాణాల రాజయ్య కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్ దొంతు మమత కొండ ఉప్పలయ్య జిన్న లచ్చయ్య ఉన్నారని తెలిపారు. ఈ మహాసభలో తీసుకున్న ఉద్యమ కర్తవ్యాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ప్రజా ఉద్యమాల నిర్వహణకు అవసరమైన నాయకత్వం సిద్ధం చేయాలన్నారు. అట్లాగే ఈనెల 16, 17 తేదీలలో డోర్నకల్ మండల కేంద్రంలో జరిగే సిపిఐ(ఎం) జిల్లా 4 వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుండి వీరన్న, ఖమ్మం అర్బన్ మండలం కార్యదర్శి బత్తిని ఉపేందర్ షేక్ షరీఫ్ నాయకులు మౌలానా అల్లి శ్రీనివాస్ రెడ్డి బయ్య సురేష్ వెంకటేష్ గణేష్ ప్రమీల ప్రియాంక మహేష్ ఉప్పలయ్య గంగరాజు రామ్మూర్తి స్వామి తదితరులు ఉన్నారు.

మదనా పురం మండల కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 08: వనపర్తి జిల్లా మదనా పురం మండలం కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి నవంబరు 08: టేక్మాల్ మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు కే బ్రహ్మం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిజెపి పార్టీ కి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ మును స్వీకరిస్తున్నారు ఈరోజు ప్రపంచ దేశాల్లో భారత్ కు గౌరవం దక్కుతుందంటే మోడీ కృషి, బిజేపీ ప్రభుత్వ మే కారణం అని అన్నారు. రాబోయే 2025 సంవత్సరంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు ప్రధానమంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి యువకులు రైతులు ఆకర్షితులై భారీగా బిజెపి సభ్యత్వ నమోదు స్వీకరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏళ్లపేట రాజు మండల ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు మండల కోశాధికారి దుర్గ ప్రసాద్, బిజెపి కార్యకర్తలు దుర్గయ్య, పెంటయ్య, మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిర్రగూడూరు లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 08: అడ్డ గూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి సోమనారాయణ షేక్ సయ్యద్ చిత్తలూరివెంకటయ్య చిత్తలూరి లింగయ్య కల్లట్లపల్లి సోమయ్యకూటి కంటి సోమయ్య (టీవీ9) పర్రపాటి రాములు చిత్తలూరి సోమల్లు చిత్తలూరి చైతన్య కుమార్ చిత్తలూరి రాము చిత్తలూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు

మెట్ పల్లి లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి (54) వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీ పీసీసీ నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని 9 నెలల పరిపాలనలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత వరకు నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సందిళ్ల మల్లేష్ పటేల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు 11 వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏశాల రాజారెడ్డి మరియు ఎన్ఎస్యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com